శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ మద్వేద మార్గ ప్రతిష్ఠాపనాచార్యోభయ
వేదాంత ప్రవర్తకులైన శ్రీమత్పరమహంస
పరివ్రాజికా వార్యులైన తిరుమల తిరుపతి
తిన్ననూరు దేవస్థానములకు ధర్మకర్తలైన
పెరియ కోవిల్ కేళ్వి అప్పన్

శ్రీ V.J. చుక్కపల్లి గారికి
చైర్మన్
శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం.
డెన్వర్. కొలరాడో.

శ్రీ ......శఠగోప రామానుజ........ పెద్ద జీయర్ స్వామి వార్లు
శ్రీ పెద జీయ్యంగార్ మఠం.
227. G.N. మాడవీధి, తిరుపతి.
నారాయణ స్మరణపూర్వముగా వ్రాయించి పంపిన పత్రిక

తేది: 22-11-2013.

విషయము :- ఉత్సవమూర్తుల వేంచేపు గురించి:

శ్రీమాన్ V.J. చుక్కపల్లి గారికి అనేక అనుగ్రహము-

లు!

డెన్వర్. కొలరాడో లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయమును మీరు మీ సారథ్యములోని భక్తులందరు కలిసి నిర్మించు- కొని నిర్వహించుచున్నందులకు చాలా సంతోషము.

శ్రీ పాంచరాత్రాగమ, తెన్నాచార్య సంప్రదాయ ప్రకారముగా శ్రీ స్వామి వార్లకు మీరు, మీ బృందము వారు చేస్తున్న కైంకర్యములకు మా యొక్క అనేక మంగళాశాసనములు. మీకు, మీ బృందములకు శ్రీ స్వామి అనుగ్రహము ఎల్లప్పుడు కలగాలని ఆ శ్రీవారిని ప్రార్థించుచున్నాము.

మీ దేవాలయము యొక్క ప్లాను పరిశీలించినాము. మీ ఆలయములో జరుగు కైంకర్యములలో ధ్రువబేరమునకు జరిగే అన్ని కైంకర్యములను శ్రీ పాంచరాత్రాగమ సాంప్రదాయ ప్రకారముగా ఉత్సవ మరియు అన్ని బేరములకు జరుగునట్లు శాస్త్రము.

గర్భాలయములో ధ్రువబేరముతో పాటు భోగమూర్తి, చిన్న ఉత్సవమూర్తులు (స్నపన బేరము) మాత్రము ఉంచి, తక్కిన ఉత్సవమూర్తులందరిని గర్భాలయములో స్థలము చాలనందువలన మొదటి ప్రాకారములోపల తగిన ప్రదేశమందు వేంచేపు- చేయుట శాస్త్ర సమ్మతము.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ మద్వేద మార్గ ప్రతిష్ఠాపనాచార్యోభయ
వేదాంత ప్రవర్తకులైన శ్రీమత్పరమహంస
పరివ్రాజికా వార్యులైన తిరుమల తిరుపతి
తిన్ననూరు దేవస్థానములకు ధర్మకర్తలైన
పెరియ కోవిల్ కేల్వి అప్పన్
శ్రీ ....శఠగోప రామానుజ పెద్ద జీయర్ స్వామి వారు

శ్రీ V.J. చుక్కపల్లి గారికి,

నారాయణ స్మరణపూర్వముగా వ్రాయించి పంపిన పత్రిక



అలాగే మీ ఆలయ ప్లాన్ పరిశీలనలో శ్రీ భగవద్రామానుజ-స్వామి వారి సన్నిధి ప్రతిష్ఠించియుండుట సంతోషకరము.

శ్రీ భగవద్రామానుజాచార్యుల వారి సన్నిధి యొక్క ఎదురుగా పైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయములోని విధముగా శ్రీవారి పుష్ప కైంకర్యముల కొరకు ఆ స్థలమును పుష్ప మండపముగా వినియోగించు కొనవలసినదిగా మేము సూచించుచున్నాము.

మీకు, మీ బృందమునకు శ్రీ స్వామి వారి, భగవద్రామానుజాచార్య అనుగ్రహములు ఎల్లప్పుడు కలిగి ఇటువంటి సద్విషయములు, కైంకర్యములు నిర్వహించ గలరని ఆశించుచున్నాము.

అనేక మంగళాశాసనములతో

SRI PEDDA JEEYANGAR VARU
Sri H.H. Pedda Jeeyangar Mutt
Tirupati.

22-11-2013




TEMPLE FLOOR PLAN OF

**SRI VENKATESWARA SWAMY**

**TEMPLE OF COLORADO.**

1495, SOUTH RIDGE ROAD,CASTLE ROCK,CO -80104.USA.

SRI PEDDA JEEYANGARVARU
Sri H.H. Pedda Jeeyangar Mutt
Tirupati.

గోడవర్తి అనంత వెంకట దీక్షిత్
శ్రీ పాంచరాత్ర ఆగమ పండితులు
తిరుమల తిరుపతి దేవస్థానములు
శ్రీ వేఙ్కటేశ్వర వేద పాఠశాల, ధర్మగిరి, తిరుమల

☎ 0877-2238817 సెల్ : 9848246802
ఇంటి నెం. 1-72-10/10
శంకరనాయుడు కాలనీ
తిరుచానూరు, తిరుపతి.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీః

తేది 17-11-2013.

శ్రీమాన్ VJ చుక్కపల్లి గారికి, దివ్య ఆశీస్సులతో—

డెన్వర్ కొలరాడో లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారము గా ప్రతిష్ఠింపబడి నిత్యకైంకర్యములు నిర్వహించుచుండుట ముదావహము.

శ్రీ స్వామివారి గర్భాలయము సుమారు 9'-0" x 9'-0"— గా ఉన్నది. ధ్రువబింబమును ప్రతిష్ఠించి, మకర తోరణాది అలంకారములు ఏర్పాటు చేసిన పిమ్మట అచ్చటి స్థలాభావము—ను మేము గమనించితిమి. శాస్త్ర ప్రకారము బింబములన్నీ గర్భాలయంలోనూ, లేక అంతరాలయం లోనూ లేదా మొదటి ప్రాకారము లోనూ ఉండవచ్చును. విగ్రహములు బాగా బరువుగా ఉండుటము వలన గర్భాలయంలో మూల విగ్రహముల తో పాటుగా భోగ శ్రీనివాసమూర్తిని, చిన్న ఉత్సవ మూర్తిని (చిన్న శ్రీదేవి, భూదేవి లతో కూడిన స్వామి) సాలగ్రామాలను మాత్రము ఉంచి, మిగతా అన్ని ఉత్సవమూర్తులను మొదటి ప్రాకారము లోపల సావకాశంగా ఉంచుకొనవచ్చును. అనేక పురాతన దివ్య దేశము లలోని ఆలయాల లో ఇలా ఉండుట మనం గమనించవచ్చును.

శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రప్రకారముగా నిర్మించి, ప్రతిష్ఠించిన ఈ ఆలయమునందు యథాశాస్త్రముగానే వివిధ ఉత్సవాదులు, ఆరాధనలు జరిపించుకొనుటకు తగిన శక్తిని శ్రీయఃపతి మీకు, భక్తులకూ కలిగించాలని ఆకాంక్షిస్తూ...

G.A.V. Deekshits 17/11/13.
T.T.D. Agama Pandit